

నవభూమి

తెలంగాణ

అనుబంధం

10 అక్టోబర్ 2024 గురువారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


## బతుకమ్మ చీరలను తులం బంగారం హామీని

# మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

◆ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ నవభూమి :** కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద 16 రూపాయలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి లబ్ధిదారునికి తులం బంగారం ఇవ్వాలని నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు కొల్చారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సంబంధించిన 76 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన బతుకమ్మ పండుగకు గత ప్రభుత్వంలో ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగ కు మహిళలకు ఇప్పటివరకు చీరలు పంపిణీ చేయకపోగా 500 రూపాయలు చెల్లిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారని అన్నారు బతుకమ్మ ఘాట్ ల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని గత ప్రభుత్వంలో బతుకమ్మ ఘాట్ ల వద్ద పరిశుభ్రం చేసి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు ఎప్పుడో మంజూరైన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడానికి 8 నెలల సమయం పట్టిందని పలుమార్లు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలని నేను విజ్ఞప్తి చేశానని ఆ సమయం ఈరోజు ఫలించిందని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయకపోగా గ్యాస్ సబ్సిడీ కూడా లబ్ధిదారులకు అందడం లేదని ఆరోపించారు గ్యాస్ సబ్సిడీకి సంబంధించి మెదక్ వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల, మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, ముత్యం ప్రవీణ్ కుమార్ కరెంటు రాజా గౌడ్ ఆశన్న గారి అంజయ్య చిన్న రాములు వేమారెడ్డి కొమ్ముల యాద గౌడ్ చిట్యాల యాదయ్య సాయిని సిద్ధిరాములు వినోద్ నాయక్ గోదావరి ఆరే రవీందర్ ఆంజనేయులు యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి వై ఎల్లేష్ ఎల్లయ్య కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు

# బహుమతులు అందజేత



**నర్సాపూర్ నవభూమి :** కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో మండల బిఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు తన సొంత వ్యయంతో సీజన్ 3 ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలను మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో జాతీయ గీతం ఆలపించి టాస్ వేసి లాంచనంగా ప్రారంభించగా 6 కబడ్డీ జట్టుల మధ్య పోటాపోటీ నెలకొనగా ఫైనల్ ఎంపికైన కబడ్డీ జట్టుల మధ్య బుధవారం నాడు యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు మరో మారు టాస్ వేసి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దసరా పండుగ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు యువత ఉత్సాహంతో చాలామంది ముందుకు వచ్చినప్పటికీ ఆరు జట్లను ఎంపిక చేశామని క్రీడా పోటీలను నిర్వహించడం వల్ల యువతలో క్రీడా నైపుణ్యాలతో శారీరక దారుఢ్యం పెంపొందడం జరుగుతుందని అన్నారు. ఫైనల్ జట్టుల బహుమతులను పంపిణీ చేయడానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై మొదటి బహుమతి విజేతలకు12000

■ **ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

రూపాయల ప్రైజ్ మనీ ద్వితీయ బహుమతి విజేతలకు 6000 వేల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కోనాపూర్ గ్రామంలో బతుకమ్మ దసరా పండుగ వస్తుందంటే పండగ వాతావరణంతో పాటు క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఆసక్తికరమైన వాతావరణం నెలకొల్పడంలో శ్రద్ధ వహించిన మండల యువత అధ్యక్షులు సంతోష్ రావును పలువురు నాయకులను అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు, ఆదాం ఎల్లేశం, ఉదయ వేమారెడ్డి, రంగంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, మాజీ సర్పంచులు రమేష్, వెంకటేశం గుప్తా,నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బహుజనులకు ఆత్మ గౌరవం నిలిపిన నాయకుడు



## దుర్గాదేవి మండపం వద్ద విద్యార్థులకు సరస్వతి పూజలు,అన్న ప్రసాద వితరణ





**కాటారం,అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోని దాన్వాద గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి నవరాత్రుల్లో ఏడవ రోజు బుధవారం రోజున దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు, గణపతి,గౌరీ పూజలు,నవగ్రహ పూజలు,కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సరస్వతి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.విద్యార్థులకు కమిటీ వారు పూజ వస్తువులు సమకూర్చారు.అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని భక్తి శ్రద్ధలతో సరస్వతి అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.పూజల అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేసారు.దుర్గాదేవి అమ్మ వారు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనం ఇస్తుందని,గురువారం దుర్గాదేవిగా,శుక్రవారం మహిషాసుర మర్ధిని గా,శనివారం రోజున రాజ రాజేశ్వరీ దేవిగా దర్శనం ఇస్తుందని ఆలయ అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ తెలియ జేసాడు.ఆదివారం రోజున అమ్మవారి రథయాత్ర గ్రామ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తుందని,రథయాత్ర తర్వాత అమ్మవారిని కాళేశ్వరం త్రివేణి సంగమం లో నిమజ్జనం చేయడం జరుగుతుందనీ తెలిపారు.భక్తులు కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## పోస్ట్ ఆఫీస్ అధికారుల నిర్లక్ష్యం.. యువకుడికి చేజారిన ఉద్యోగం

**జడ్చర్ల,నవభూమి న్యూస్ ప్రతినిధి:**మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్‌కు చెందిన బి.నాగరాజు బీఎస్సీ చదివి తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌లో ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాడు.ఒకే ఉద్యోగం ఉండటంతో ఇంటర్వ్యూకు అర్హత సాధించాడు.. సెప్టెంబరు 27న ఇంటర్వ్యూకు హాజరు కావాలని అధికారులు సెప్టెంబరు 4న స్పీడ్ పోస్టు ద్వారా లేఖ పంపారు.ఆ లేఖ నాగరాజుకు ఒక నెల తర్వాత,ఈ నెల 4న అందింది. ఇంటర్వ్యూ గడువు ముగియడంతో నాగరాజు ఉద్యోగాన్ని కోల్పోయాడు.ఈ విషయమై నాగరాజు వెళ్లి పోస్ట్ ఆఫీస్ అధికారులను అడగగా తమకు 4వ తేదీనే లేఖ వచ్చింది,అప్పుడే మేము ఇచ్చామని సమాధానం ఇచ్చారు.



### దుర్గాదేవి సన్నిధిలో

# విద్యార్థులకు సరస్వతి పూజలు

- 51 రకాల ప్రసాదాలు













**కాటారం,అక్టోబర్ 9 నవభూమి ప్రతినిది ,**:కాటారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి నవరాత్రుల్లో ఏడవ రోజు బుధవారం రోజున దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు,గణపతి,గౌరీ పూజలు,నవగ్రహ పూజలు,కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు సరస్వతి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు కమిటీ వారు పూజ వస్తువులు సమకూర్చారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని భక్తి శ్రద్ధలతో సరస్వతి అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి వివిధ రకాల ప్రసాదాలు తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు.మహిళలు తెచ్చిన ప్రసాధాలకు కమిటీ వారు పేర్లు నమోదు చేసుకుని లక్కీ డ్రా ద్వారా నాలుగు బహుమతులు అందజేశారు.ప్రసాద బహుమతుల లో మొదటి బహుమతి అనంతుల అరుణ,రెండవ బహుమతి పుల్లూరి సుజాత,మూడవ బహుమతి దారం యశ్వంత్ లు అందుకోగా ప్రత్యేక బహుమతిని మద్ది విజయలక్ష్మి కైవసం చేసుకున్నారు.మూడు బహుమతులు కమిటీ నుండి సమకూర్చగా, ప్రత్యేక బహుమతి అనంతుల రమేష్ బాబు అందజేశాడు.దుర్గాదేవి అమ్మవారు రోజు కొక రూపంలో భక్తులకు దర్శనం ఇస్తుందని,గురువారం దుర్గాదేవిగా,శుక్రవారం మహిషాసుర మర్ధిని గా,శనివారం రోజున రాజ రాజేశ్వరీ దేవిగా దర్శనం ఇస్తుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ తెలిపాడు.ఆదివారం రోజున అమ్మవారి రథయాత్ర గ్రామ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తుందని,రథ యాత్ర తర్వాత అమ్మవారిని కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిమజ్జనం చేయడం జరుగుతుందనీ తెలిపారు.భక్తులు కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కారు బైకు ఢీ: యువకుడికి గాయాలు

**నర్సాపూర్ నవభూమి:** ప్రమాదవశాత్తు కారు బైక్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం కొల్చారం మండలంలోని రాంపూర్ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నిఖిల్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న యువకుడు నిఖిల్ తన స్వగ్రామైన జోగిపేట నుండి డిపిఓ ఆదేశానుసారం చిన్న ఘనపూర్ గ్రామ సమావేశానికి హాజరై ముగిసిన వెంటనే మెదక్ డిపిఓ కార్యాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో రాంపూర్ వద్ద వేగంగా వస్తున్న కారు తన బైక్ను బలంగా ఢీ కొట్టింది. కింద పడిపోయిన నిఖిల్ కుడి కాలు తొడ భాగంలో విరిగింది. ప్రమాదాన్ని చూసిన వాహనదారులు వెంటనే 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు నిఖిల్ సోదరుడు అయిన హేమంత్ ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేస నమోదు తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటాం



కల్వకుర్తి,నవభూమి న్యూస్ ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఆలేటి లక్ష్మమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం జరిగింది.మృతురాలు లక్ష్మమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులకు 7.000 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్ ,శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దున్న రామానుజన్, శేసిరెడ్డి , భాస్కర్,అంజారెడ్డి, పోలే రవి,ఆవ గణేష్, యాదయ్య,జంగయ్య గౌడ్, ఆవ తిరుపతయ్య, మేకల స్వామి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్థిక సాయం





కల్వకుర్తి,కడ్తాల్,నవభూమి న్యూస్ కల్వకుర్తి (ప్రతినిధి) :-కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతో బుధవారం ఉదయం 6 గంటలకు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కానుగు బావి చేరుకొని బిచ్చి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అనంతరం మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపిటిసి గోపాల్ డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ రాములు,మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, రైతు సమితి సభ్యులు నరసింహా డైరెక్టర్ లాయక్ అలీ మాజీ వార్డు సభ్యులు భీమన్ లక్ష్మణ్ నాయకులు లక్ పతి,శ్రీను,రాజు, బిచ్చియ్య టిక్ లాల్ కిషన్,చందర్ కోటియ్య, పాండు,సేవ్య,లక్ష్మణ్,గోపి,శంకర్,జె డిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్,నర్సింగ్,జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సేల్ డీడ్ డాక్యుమెంట్లో ఉండాల్సిన

# ముఖ్యమైన విషయాలు తెలుసా




కల్వకుర్తి,నవభూమి ప్రతినిధి ,: సేల్ డీడ్ అనేది భూమి లేదా ఆస్తి అమ్మకం/కొనుగోలు ప్రక్రియలో ఒక ముఖ్యమైన దస్తావేజు అని మన అందరికీ తెలుసు. సేల్ డీడ్ అనేది అమ్మకందారుడు మరియు కొనుగోలుదారుడు మధ్య ఒప్పందాన్ని చట్టబద్ధంగా నమోదు చేస్తుంది.అయితే చాలామందికి సేల్ డీడ్ డాక్యుమెంట్లో ఎలాంటి విషయాలు ఉండాలో తెలియక నష్టపోతుంటారు.అసలు సేల్ డీడ్ లో ఎలాంటి విషయాలు నమోదు చేయాలి ? ఏ ఏ అంశాలను ప్రస్తావించాలి ? సేల్ డీడ్ దస్తావేజులో భూమి అమ్మకం దారుడు నుంచి కొనుగోలుదారుడు రాసుకోవాల్సిన పది విషయాలు గురించి వివరంగా తెలుసుకుందాం.మొదట, సేల్ డీడ్లో భూమి లేదా ఆస్తి యొక్క పూర్తి వివరాలు ఉండాలి. ఇందులో ఆస్తి యొక్క స్థానం, పరిమాణం, సరిహద్దులు మరియు ఇతర భౌగోళిక వివరాలు పూర్తిగా ఉండేలా చూసుకోవాలి.రెండవది, అమ్మకందారుడి మరియు కొనుగోలుదారుడి వ్యక్తిగత వివరాలు. వీటిలో వారి పేర్లు, చిరునామాలు మరియు ఇతర గుర్తింపు వివరాలు అక్షర దోషం లేకుండా రాసుకోవడం చాలా ముఖ్యం.మూడవది, అమ్మకం ధర మరియు చెల్లింపు విధానం. ఇందులో మొత్తం అమ్మకం ధర, చెల్లింపు విధానం మరియు చెల్లింపు తేదీల వివరాలను అంకెలు మరియు అక్షరాలలో రాసుకోవడం మంచిది. ఈ విషయాలను ఒకటికి పది సార్లు చెక్ చేసుకుని చూసుకోవాలి.నాలుగవది, అమ్మకందారుడు ఆస్తి పై హక్కులు మరియు హక్కుల బదిలీ. ఇందులో అమ్మకందారుడు ఆస్తి పై పూర్తి హక్కులు కలిగి ఉన్నాడని మరియు ఆ హక్కులను కొనుగోలుదారునికి బదిలీ చేస్తున్నాడని పేర్కొనాలి.ఐదవది, ఆస్తి పై ఏవైనా బకాయిలు ఉంటే తెలియజేయాలి లేదా ఆస్తిపై బాండ్లు ఉన్నాయా లేవా అనే విషయాన్ని కూడా తెలియపరచాలి . ఇందులో ఆస్తి పై ఉన్న ఏవైనా బకాయిలు లేదా బాండ్లు ఉంటే వాటి వివరాలు ఇవ్వాలి.ఆరవది, ఆస్తి యొక్క భౌతిక స్థితి. అంటే రాబోయే రోజులలో ఏవైనా మార్పులు చేర్పులు చేయడం లాంటివి లేదా ఆస్తి మధ్యలో నుంచి దారులు ఇవ్వడం హద్దులు మార్చడం ఇలాంటి. ఆస్తి యొక్క ప్రస్తుత స్థితి మరియు భవిష్యత్తులో ఏవైనా మార్పులు ఉంటే వాటి వివరాలు ఇవ్వాలి. ఏడవది, అమ్మకందారుడు మరియు కొనుగోలుదారుడు మధ్య ఒప్పందం. ఇందులో అమ్మకందారుడు మరియు కొనుగోలుదారుడు మధ్య ఉన్న అన్ని ఒప్పందాలు మరియు షరతులు వివరించాలి.ఎనిమిదవది, సాక్షుల వివరాలు. ఇందులో సేల్ డీడ్ పై సంతకం చేసిన సాక్షుల పేర్లు మరియు చిరునామాలు వ్యక్తిగత ఫోన్ నెంబర్ తో సహా ఇవ్వాలి.తొమ్మిదవది, రిజిస్ట్రేషన్ వివరాలు. ఇందులో సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు ఇవ్వాలి.పదవది,ఇతర ముఖ్యమైన షరతులు. ఇందులో అమ్మకందారుడు మరియు కొనుగోలుదారుడు మధ్య ఉన్న ఇతర ముఖ్యమైన షరతులు మరియు ఒప్పందాలు వివరించాలి.ఇవే కాకుండా ఇంకొక అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే సేల్ డీడ్ అగ్రిమెంట్ లో ప్రాపర్టీ కి సంబంధించి ఎక్కడ ఎవరితోనూ అగ్రిమెంట్ చేసుకోలేదు. ఎవరికి వీలునామా రాయలేదు. ఎవరి వద్ద ఈ ప్రాపర్టీ తాకట్టు పెట్టలేదు. దీని మీద నాకు సర్వ హక్కులు ఉన్నాయి. నా తర్వాత నా పిల్లల కూడా ఈ ప్రాపర్టీ మీద హక్కులు లేవు. అనే అంశాలను ప్రస్తావిస్తూ ఈ అంశాలను డ్రాఫ్ట్ చేసుకొని కొనుగోలు చేసుకోవాలి.ఈ పది విషయాలు సేల్ డీడ్ దస్తావేజులో ఉండటం ద్వారా భూమి అమ్మకం ప్రక్రియను చట్టబద్ధంగా మరియు సురక్షితంగా చేయవచ్చు. సేల్ డీడ్ రాసుకున్నక అది చట్టపరంగా చెల్లుబాటు చేయడానికి దీనిని రిజిస్ట్రేషన్ చేయాలి.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో, సేల్ డీడ్ను సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించాలి మరియు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, సేల్ డీడ్ చట్టపరంగా చెల్లుబాటు అవుతుంది. సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన అన్ని రకాల ఖర్చులు బాధ్యతలు కొనుగోలుదారులు భరించవలెను.సేల్ డీడ్ అనేది ఆస్తి లేదా భూమి కొనుగోలు విషయానికి సంబంధించి ఒక ముఖ్యమైన పత్రం. ఇది ఆస్తి బదిలీకి సంబంధించిన చట్టపరమైన ఆధారాన్ని అందిస్తుంది. ఇది కొనుగోలుదారుడు మరియు అమ్మకందారుడు మధ్య ఉన్న ఒప్పందాన్ని చట్టపరంగా గుర్తిస్తుంది మరియు భవిష్యత్తులో ఏవైనా వివాదాలు తలెత్తినప్పుడు,ఈ పత్రం ఆధారంగా సమస్యలను పరిష్కరించవచ్చు..

### ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ ఇండియన్ ఫ్లాగ్‌షిప్ ఇంటిగ్రేటింగ్ సర్వీసెస్ కోసం

# పియన్‌బితో ప్రధాన ఒప్పందం

హైదరాబాద్‌: 09 అక్టోబర్ (ఆదాబ్ హైదరాబాద్‌): ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ ఇటీవల కొనుగోలు చేసిన తన వ్యాపారానికి చెందిన భారతీయ ప్రధాన అనుబంధ సంస్థ, ఎబిక్స్ క్యాష్ లిమిటెడ్, భారతదేశంలోని అగ్ర మూడు ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)తో నెట్‌వర్క్ ఇంటిగ్రేటింగ్ సర్వీసెస్ కోసం గణనీయమైన ఒప్పందాన్ని పొందినట్లు ప్రకటించింది.సుమారు రూ 138.75 కోట్ల విలువైన కాంట్రాక్ట్, మరో 3 సంవత్సరాలకు ఇవ్వబడుతుంది, ఇది కంపెనీ సామర్థ్యాలను ప్రదర్శించడమే కాకుండా, దాని ఆధిపత్యాన్ని మరియు ఆర్థిక వ్యవస్థలోని ఈ కీలక రంగంలో కంపెనీకి అందుబాటులో ఉన్న విస్తారమైన అవకాశాలను హైలైట్ చేస్తుంది. దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు. 2021 నుండి, భారతదేశం అంతటా పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క ఎంటర్‌ప్రైజ్-వైడ్ నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి ఎబిక్స్ బాధ్యత వహిస్తుంది. అక్టోబరు 1, 2024న ప్రారంభమయ్యే ఈ కాంట్రాక్టు అదనంగా మూడేళ్లపాటు పునరుద్ధరించబడిందని కంపెనీ ధృవీకరించడం గర్వంగా ఉంది.ఈ కాంట్రాక్ట్ కింద కవర్ చేయబడిన సేవలు 10,800 శాఖలు, 5,000 ఏటీఎం లు మరియు పిఎన్బి ప్రాయోజిత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల 4,000 శాఖలతో సహా పిఎన్బి యొక్క విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంటాయి. అదనంగా, ఎబిక్స్ క్యాష్ ఢిల్లీలో ఉన్న అత్యాధునిక డేటా సెంటర్, అడ్వాన్స్‌డ్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ మరియు ముంబైలోని డిజాస్టర్ రికవరీ సెంటర్‌తో పాటు 13 జోనల్ కార్యాలయాలు మరియు 131 సర్కిల్ కార్యాలయాలను నిర్వహిస్తుంది."ఎబిక్స్ అసాధారణమైన ప్రయాణం యొక్క ట్రోఫోల్‌లో ఉంది, ఇది స్థితిస్థాపకత మరియు శ్రేష్ఠతకు తిరుగులేని నిబద్ధత ద్వారా నిర్వచించబడింది. ఎబిక్స్ పిక్ ని కొనుగోలు చేసిన తర్వాత రాబోయే ఆశాజనకమైన పునరుజ్జీవనాన్ని స్వీకరిస్తూ, మా విజయాలను ప్రతిబింబిస్తూ ఈ రోజు ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. మా అంకితభావంతో కూడిన బృందం తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తూ, మా ప్రధాన బలాన్ని మెరుగుపరుస్తుంది, "అని దూరదృష్టి గల వ్యవస్థాపకుడు శ్రీ వికాస్ గార్గ్ వ్యాఖ్యానించారు. ఎరయా ఎబిక్స్ వ్యాపారం అపూర్వమైన ఎత్తులకు చేరుకుంది.

ERAAYA
Lifespaces Limited

# ప్రతి ఒక్క యువకుడు ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

## మున్సిపల్ కౌన్సిలర్ అనంత్ రెడ్డి





**వికారాబాద్ అక్టోబర్ 9 నవభూమి జిల్లా ప్రతినిధి :** సమాజంలో ప్రతి యువకుడు ఉపాధి మార్గాలను స్వయంగా ఎంచుకొని లబ్ధి పొందాలని వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ అనంత్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం బ్లూ వే కార్ వాషింగ్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఇతర ప్రైవేటు ఉద్యోగాలకై వెతుకులాడకుండా స్వయం శక్తితో ముందుకు సాగాలని ఆయన సూచించారు ప్రభుత్వం వ్యాపార నిమిత్తము రుణ సదుపాయాలు కూడా కల్పిస్తుందని చిరు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈషా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి పూడూర్ పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ రఘునాథ్ దశరథ్ వాషింగ్ సెంటర్ యజమానులు అనిల్ శ్రీకాంత్ సిబ్బంది శశి యాదవ్ సాయి మహేష్ శ్రీధర్ దీక్షిత్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుజనులకు రాజ్యాధికారమే సాధించడమే కాన్షీరామ్ లక్ష్యం

## తాండ్ర గ్రామంలో ఘనంగా కాన్షీరామ్ 18వ వర్ధంతి

**కల్వకుర్తి,నవభూమి ప్రతినిధి:** దేశంలోనే బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించి పెట్టడమే మాన్యశ్రీ కాన్షీరామ్ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జీ ఎట్టి ఆంజనేయులు అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 18వ వర్ధంతిని కల్వకుర్తి మండల తాండ్ర గ్రామం లో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అంటూ దేశంలోని పలు రాజకీయ పార్టీల నాయకుల్లో రాజకీయ ప్రకంపనాలను సృష్టించిన మహా మేధావి కాన్షీరామ్అన్నారు.బీసీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల కొరకు మండల్ సిఫారసులను అమలు చేయాలని.. మండల్ కమిషన్ అమలుకరో.. నైతో కుర్చీ ఖాళీ కరో అని అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ కు అల్టిమేట్ జారీ చేసి తద్వారా బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయించిన ఘనత కాన్షీరామ్ కే దక్కుతుందన్నారు.పదండి మీ కాళ్ళ మీద పార్లమెంటుకు అని బహుజన సమాజాని చైతన్యవంతం చేసి కూటికి లేనోళ్ళని కూడా పార్లమెంటు, అసెంబ్లీలకు కాన్షీరామ్ పంపడం జరిగిందన్నారు.నేటికీ కూడా బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల ఐక్యతంగా ఉండి బహుజన రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని పిలిపించారు. బహుజన రాజ్యాధికారం కేవలం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ పని విధానం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలను కాన్షీరామ్ పని విధానంతో సాధించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్,బోల్లే పర్వతాలు దాసరి చంటి కొప్పు మల్లేష్ కిట్టు కాన్షిరాం దిలీప్ అనిల్ అజయ్ పాల్గొన్నారు.



# తర్నికల్ తండాలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి,:** కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి మండలం,తర్నికల్ తండాకు చెందిన రాత్లవత్ హనుమంతు నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్నీ తండాకు చెందిన ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యుల ద్వారా తెల్సుకున్న,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఙ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్పందించి తమ ట్రస్టు ద్వారా మృతురాలి కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు %ఙ% మండల బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, మండల తాజా మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, తర్నికల్ తండా తాజా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ తండా అధ్యక్షుడు గుండ్య నాయక్,రవి నాయక్, శ్రీను నాయక్, రామ్ లాల్ , భాస్కర్ నాయక్,గోపి నాయక్,వెంకటేష్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున గొప్ప మనస్సును చాటుకున్న డాక్టర్.మౌనిక

**కాటారం,అక్టోబర్ 09 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మౌనిక బుధవారం రోజు తన పుట్టినరోజు సందర్భంగా సంప్రదాయ పద్దతి గా కుటుంబ సభ్యులతో జరుపుకోవటం అనేది కాకుండా,ఈ మధ్య కాలములో చాల మంది యువత ద్విచక్ర వాహనాలు తో ఆక్సిడెంట్ రూపములో తలకు బలమైన గాయాలు తగిలి మరణిస్తున్న అనేక సంఘటనలు చూసి చలించిన డాక్టర్.మౌనిక గొప్ప ఆలోచనతో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ని సంప్రదించారు.స్వయంకృషి స్వచ్ఛంధ సంస్థ చేస్తున్న అనేక కార్యక్రమాలను చూస్తున్న ఎంతోమంది యువతకి మార్గదర్శకు లుగా ప్రతి రోజు ఎదో ఒక కారణము తో రోడ్డు ప్రమాదాలలో ఆసువులు బాస్తున్న ఎంతో మంది యువతకు ఆపన్నహస్తము ఇవ్వాలని 30 మంది గ్రామీణ ప్రాంతములో వివిధ రంగాలలో పని చేస్తున్న యువతకి హెల్మెట్స్ అందించారు.ఈ సందర్భముగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ నేటి సమాజంలో యువత అందరు కూడా ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని అన్నారు.ప్రమాదాలు జరిగినపుడు హెల్మెట్ ఉంటే ప్రమాదం నుండి బయట పడచ్చు అని వారు తెలిపారు. తన పుట్టిన రోజున స్వయం కృషి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యములో నన్ను భాగస్వామిని చేసి,నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ కు,స్వచ్ఛంధ సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రములో స్వయంకృషి సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు.కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ను పలువురు అభినందించారు.







# యాదవముద్దుబిడ్డ కీర్తిశేషులు గడ్డి శంకరయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ

## సంధిని వేణి మహేంద్ర నాథ్ యాదవ్ డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 09 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ నా ప్రాణ స్నేహితుడు ప్రియ మిత్రుడు సందెనవేని మహేంద్ర నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గడ్డి శంకరయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ యాదవ ముద్దుబిడ్డ మంచికి మారుపేరు నిలిచి అందరి హృదయాల్లో చెరగని మిమ్మల్ని మేము ఎప్పటికీ మరువలేము మీ అకాల మరణానికి చింతిస్తూ మీ పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ఆశిస్తూ మీకు ఇవే మా ఘన నివాళులు అనంతరం గడ్డి శంకరయ్య యాదవ్ జ్ఞాపకార్థం కాజిపల్లి గోత్రాల వాడ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాడి రాజబాబు, దేవ మనోహర్, బోయ మహేందర్, కుమ్మరి రమేష్, డబ్బా రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, మహేష్, బాలరాజు, బానయ్య, మహిళలు పాల్గొన్నారు

# నేషనల్ హైవేపై దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 09( నవ భూమి ):** నాడు గుంతలతో,నేడు దుమ్ముతో అవస్థలు తాత్కాలిక మరమ్మత్తులతో ప్రయాణికుల ఇక్కట్లు శ్వాసకోస రోగాల బారిన పడతామని ప్రయాణికులు ఆందోళన జోడు వాగు నూతన బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో...?ప్రయాణికుల కష్టాలు తీరేది ఎన్నడో...?భీమారం మండల కేంద్రంలోని జోడు వాగు బ్రిడ్జి దగ్గర నేషనల్ హైవే ఎన్ హెచ్ 63 బ్రిడ్జికి రెండు వైపులా కిలోమీటర్ పొడవునా నాడు గుంతలతో ఇబ్బందులు పడిన ప్రయాణికులు, నేడు అదే బ్రిడ్జి వద్ద దుమ్ముతో అవస్థలు పడుతున్నారు.ఆ రోడ్డుపై ప్రయాణించాలి అంటే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షాకాలంలో గుంతలు ఏర్పడడంతో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవ తీసుకొని 1.80 లక్షల రూపాయలతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి రోడ్డుపై ఏర్పడిన గుంతలు కంకరతో పూడ్చారు. ఇక ప్రయాణం సాఫీగా సాగుతుంది అని ప్రయాణికులు సంతోషపడ్డారు. కానీ ఆ సంతోషం కాస్త మూన్నాళ్ళ ముచ్చటగా తయారైంది. ఆ రోడ్డుపై వాహనాల రద్దీ వలన దుమ్ము రావడంతో ప్రయాణికులు ఆ రోడ్డుపై ప్రయాణించాలి అంటే జంకుతున్నారు. విపరీతమైన దుమ్ము రావడంతో శ్వాసకోస సంబంధించిన రోగాల బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తొందరగా నూతన బ్రిడ్జి నిర్మించాలని రోడ్డుపై దుమ్ము రాకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.



# బీఎస్పీ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా దొడ్డి శ్రీనివాస్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామానికి చెందిన దొడ్డి శ్రీనివాస్ (న్యాయవాది)ని బీఎస్పీ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమితులైనారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్ర శేఖర్ గుండెల ధర్మేందర్ గారు రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ నిర్వహించిన జిల్లా సమావేశంలో నియామకాన్ని ప్రకటించినారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు . లింగం మరియు పానుగంటి ప్రవీణ్ , జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, మహేశ్వరం నియోజకవర్గం మహిళా కన్వీనర్ హిందూమతి, చేవెల్లి అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ ఇంచార్జ్ అబ్రహం లింకన్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్ , గుండె శ్రీనివాస్ చిత్రం కృష్ణ ,ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ నాయకులు సాయి రామకృష్ణ, రాజేంద్రనగర్ నియోజకవర్గం అసెంబ్లీ నాయకులు శ్రీనివాస్ , మహేశ్వరం అసెంబ్లీ మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, షాద్నగర్ నియోజకవర్గం నాయకులు గుండేటి నర్సింలు జి బాలయ్య, సొంటి శ్రీనివాస్, అభి జగన్, ఎర్ర రాధాకృష్ణ, ఆర్ చెన్నయ్య, కడుపు చంద్రయ్య మల్లేష్ సిహెచ్ రమేష్, దొడ్డి చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ప్రమాణ స్వికారానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనమండలిలోనీ వారి ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గ్, ఫరూఖ్ నగర్, కేశంపెట్, కొత్తూరు, నందిగామ,షాద్ నగర్ పట్టణానికి చెందిన 76 మంది లబ్ధిదారులుకు 19,39,500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్

◆ దేశంలో ఏఐ-ఆధారిత ఉత్పత్తులను ఆవిష్కరించింది

**హైదరాబాద్; 09 అక్టోబర్(నవభూమి):** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ (బి సి ఎస్) నాలుగు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)-ప్రారంభించబడిన ఉత్పత్తులు- బ్లూహెల్త్ అప్లికేషన్, బ్లూరా, ఏడుజెని బాయిస్టర్ సోమవారం భారత మార్కెట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. వినూత్న ఉత్పత్తులను 2024 అక్టోబర్ 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఐటీ, ఈ%ు% సి, పరిశ్రమలు %ు% వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించారు.హైదరాబాద్‌లోని నోవాటెల్ హెచ్‌ఐసీసీలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మరో అతిథిగా హాజరయ్యారు. బి సి ఎస్ చైర్మన్ జానకి యార్లగడ్డ, తమ ప్రతి ఉత్పత్తి నిజమైన వైవిధ్యాన్ని కలిగించే పరిష్కారాలను రూపొందించడంలో కంపెనీని నడిపించే వినూత్న స్ఫూర్తిని ఎలా కలిగి ఉంటుందో వివరించారు.ఈ సందర్భంగా ఐటి మంత్రి మాట్లాడుతూ, “ఆరోగ్య సంరక్షణలో ఏఐ సాంకేతికత మాత్రమే కాదుబీ ఇది జీవితాలను మార్చడానికి సంబంధించినది. కృత్రిమ మేధస్సు యొక్క శక్తిని ఉపయోగించడం ద్వారా, మేము రోగనిర్ధారణను మెరుగుపరచవచ్చు, చికిత్సను వ్యక్తిగతీకరించవచ్చు మరియు మెరుగైన ఫలితాలను అందిస్తాము, చివరికి ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావచ్చు. మరియు ప్రతి వ్యక్తికి సమర్ధవంతంగా, మేము ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నాము.”ఈవెంట్ యొక్క హైలైట్ ఉత్పత్తి డెమోలు వారి వినూత్న ఫీచర్లు మరియు అత్యాధునిక సాంకేతికతల ద్వారా వారి సంబంధిత పరిశ్రమలను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. నిజ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ యొక్క నిబద్ధతలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. విప్లవాత్మక డిజిటల్ సొల్యూషన్స్‌తో భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడంలో ఇది తన విజయాన్ని ప్రదర్శించింది.

# న్యాయం గొంతు నొక్కలేరు

◆ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

◆ ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రకు పోలీసుల బ్రేక్

◆ షాద్ నగర్, పరిగి మీదుగా అరెస్టు చేసి తిప్పడం పట్ల ఆగ్రహం

◆ కొత్తకోటకు చేరుకుని సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణలో ప్రతిపక్షాల గొంతును నొక్కడం అన్యాయమని ప్రభుత్వం దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డితో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకున్నారు. ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా రైతుల పక్షాన పోలెపల్లి ఎల్లమ్మ దేవస్థానం నుంచి దుద్యాల్ ఎమ్మార్వో ఆఫీసు వరకు పట్నం నరేందర్ రెడ్డి బుధవారం మహా పాదయాత్ర చేయాలని నిర్ణయించారు. పాదయాత్రకు అడ్డంకులు సృష్టించాలనే ఉద్దేశంతో తుంకిమెట్ల వద్ద పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులను పోలీసులు అడ్డగించారు. పాదయాత్రకు అనుమతి లేదని చెబుతూ ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పట్నం నరేందర్ రెడ్డితో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని కొడంగల్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి షాద్‌నగర్‌వైపుగా తీసుకెళ్లారు. అనంతరం కొత్తకోటకు తరలించి అక్కడ ఉంచడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ కు తరలించడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో పాటు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కొత్తకోట పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆయనకు సంఘీభావం తెలియజేసినట్లు నవీన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. మహా పాదయాత్ర సందర్భంగా ఉదయం అరెస్ట్ చేసి సాయంత్రం వరకు కొత్తకోట పోలీస్ స్టేషన్ లో అక్రమంగా ఉంచుకుని విడుదల చేశారని తెలిపారు. పోలీసుల అక్రమ అరెస్టు పట్ల ఆయన తీవ ఆగ్రహం వ్యకం చేశారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో చాయిపే చర్చా

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల విషయం లో కొత్త వ్యూహంతో బరిలోకి సంతాపూర్ కాంగ్రెస్ నేతలు.. రివ్యూ మీటింగ్ లు చేస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రధాన పార్టీలన్నీ స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నాయి. ఎవరికీ వారు ఓటు బ్యాంకును పదిలం చేసుకునే వ్యూహాలను రచిస్తున్నాయి. కాంగ్రెస్ అసెంబ్లీ ఫలితాల్లో బీఆర్ఎస్ ఓట్లను ఎలాగైతే కొల్లగొట్టిందో ప్రస్తుతం జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల శాతం కైవసం చేసుకోవాలని హస్తం పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బీజ్యారం అంజయ్య, రఫీఖ్ అహ్మద్ పటేల్, ఉబెద్ పటేల్,మాజీ ఎంపీటీసీ కొరమోని రాజు, బురమోని శ్రీను యాదవ్, ఎద్దు చంద్రశేఖర్, తహెర్ షరీఫ్, అంజదుల్లాహ్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విషయం లో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రనికి భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా “ఎంఎస్ఎంఈ” పాలసీని తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, అదేవిధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని వారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని వారు పేర్కొన్నారు.



# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## పోలీస్ సురక్షా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ రక్ష బతుకమ్మ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖలో పని చేసే మహిళా అధికారులు మరియు సిబ్బంది మరియు కుటుంబసభ్యులు ఈ బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సబ్ డివిజన్ల వారీగా అందమైన బతుకమ్మలతో సంబరాలను చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించే పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబాలతో కలిసి నవరాత్రులలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు హాజరుకావడం ఆనందకరంగా ఉందన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఈ పూల పండగను ఎంతో అందంగా ఏర్పాటు చేసిన పోలీసు అధికారులను ఈ



సందర్భంగా ఎస్పీ అభినందించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ మహిళలు,పిల్లలు తమ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పూజలు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** మిర్యాలగూడ పట్టణం 46 వార్డు నెహ్రూనగర్ లో శ్రీ శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని బుధవారం స్థానిక మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దర్శించుకున్నారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు గుడిపాటి నవీన్, నిర్వాహకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిగిలంబట్ల ప్రవీణ్ అదేవిధంగా యూత్ కమిటీ సభ్యులను అభినందించారు.

## గణేష్ భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**పెన్‌పహాడ్, అక్టోబర్09( నవభూమి ):** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహాదానమని, దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని శ్రీ గణేష్ భవాని యూత్ సభ్యులు అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద వార్షికోత్సవం సందర్భంగా బుధవారం సంకినేని లీలమ్మ సౌజన్యంతో మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి మహేష్,కొన్ని శ్రీనివాస్,ఖమ్మంపాటి లింగయ్య,ఆకుల రాజు,జక్కుల మనోహర్, పాలకూరి శేఖర్, కొమ్ము వెంకన్న, నల్లగుండ విగ్నేష్, కొన్ని శ్రీ సాయి, ఈశ్వర్,చరణ్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

## శ్రీసరస్వతి దేవి అవతారంలో శ్రీశారదా దేవి

### అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశిష్ట పూజలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** మూలా నక్షత్రం సందర్భంగా బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ సరస్వతి దేవి అవతారంలో శ్రీ శారదాదేవి విశిష్ట పూజలు అందుకున్నారు. అవంతిపురంలోని ఉభయ దేవాలయాల్లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శృంగేరి శారదా పీఠం ధర్మాధికారి, డాక్టర్ టి శరత్ బాబు దంపతులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శనం చేయించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ చిల్లంచర్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు రామ కోటేశ్వరరావు, సత్యనారాయణ, జయశంకర్, డాక్టర్ ప్రశాంత్, మాజి ఎంపిటిసి సురేష్, కుక్కడపు రామ్మూర్తి, ఆలయ ఈవో రామచంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## అవంతిపురంలో కొబ్బరి చెట్లపై పడ్డ పిడుగు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పదవవార్డు అంబేద్కర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం రెండుచోట్ల ఇల్ల ఆవరణలోని కొబ్బరి చెట్లపై బుధవారం పిడుగుపడింది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.పత్తి పురం యాకయ్య, మహంకాళి పేరెల్లి ల రెండు కొబ్బరి చెట్లు పిడుగుపాటుకు కాలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 09:** భూదాన్ పోచంపల్లి మండలంలోని మంగళవారం గౌస్ కొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానుగా పోచయ్య అనారోగ్యంతో మృతి చెందగా .ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే పైళ్లా శేఖర్ రెడ్డి హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు కోట మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటిసుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్రెడ్డి , నాయకులుగొంగిడి వెంకటరెడ్డి ,మర్రి బుచ్చిరెడ్డి ,మునుకుంట్ల శ్రీనివాస్, గుర్రం బాల్రెడ్డి ,వెంకటేష్, కసుల ప్రసాద్ ,వీరయ్య ,సత్తయ్య, వారితో పాటు ఉన్నారు.



## కట్టుకున్న మొగుడే కాలయముడు.. చంపి ప్రమాదంగా చిత్రీకరించిన ఘనుడు

### కటకటాల పాలు ..డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** కట్టుకున్న మొగుడే కాలయముడుగా మారి భార్యను హతమార్చి ప్రమాదంగా చిత్రీకరించి కటకటాల పాలయ్యాడు. భార్యను కాల్వలో పడేసి చంపి ప్రమాదవశాత్తూ మరణించినట్టు చిత్రీకరించిన భర్తను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములపల్లి ఈకెమండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి అనుష అంగన్వాడీ టీచర్ ను భర్త కెపేరబోయిన సైదులు ఆమెపై రోజు రోజుకు అనుమానం పెంచుకుని ఈ నెల5న కామేపల్లి అంగన్వాడి టీచర్స్ అదనపు బాధ్యతలు కెనిర్వహించి భర్త సైదులు వెంట తిరిగి రావువారిగూడెం వస్తూ రావులపెంట గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఆమెను కొట్టి నెట్టివేసి తన బైక్ ను కాల్వలో పడేసి బైక్ తో కాల్వలో తాను పడి పోయినట్టు చిత్రీకరించాడని, నమ్మించే ప్రయత్నం చేశాడని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పొనుగోడు చెరువులో లభ్యమైందని ఆయన తెలిపారు. అనుమనంపై భర్త సైదులును విచారణ జరపగా అనుమానంతోభార్యను చంపి మరో పెళ్లి చేసుకుందామనే ఉద్దేశ్యంతో ఇలా చేశానని ఒప్పుకున్నాడని ఆయన తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి అతని నుండి ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి, మాడ్గులపల్లి ఎస్ఐలు డి.వెంకటేశ్వర్లు, కృష్ణయ్యలను డిఎస్పీ అభినందించారు. నిందితుడిని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశించారు.



# కురుమిద్ద రోడ్డుని బాగు చేయండి మహాప్రభో!

## కురుమిద్ద రోడ్డుపై ఓ కన్నెయ్యండి సారూ ప్రతినిత్యం ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు ప్రజలు



**కల్వకుర్తి,నవభూమి ప్రతినిధి:–** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం కురుమిద్ద రోడ్డుని బాగు చేయాలని ప్రజలు అధికారులని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మార్చాల గ్రామం నుండి జీడిపల్లి మీదుగా గుడిగాని పల్లి గ్రామం వరకు రోడ్డు అతుకుల బొంతగా మారింది అని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రతినిత్యం ఆ రోడ్డుపై గుంతలు పెద్దవిగా ఏర్పడటంతో ప్రతిరోజు ఏదో ఒక రకంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఈ రహదారిపై ప్రయాణించి కొంతమంది వాహనదారులు మరణించడం జరిగింది. సమస్య తీవ్రం అవడంతో వాహనదారులు మరియు పలు గ్రామాల ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నా కూడా నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు అన్న తీవ్ర విమర్శలు వినపడుతున్నాయి. మార్చాలా నుండి గుడిగాన్ పల్లి గ్రామం వరకు ప్రధాన రహదారిపై రైతులు ఐ కాల్వ నుండి వారి పంట పొలాలకు నీరుఅందించుకునేందుకు గోతులు తవ్వి పైప్ లైన్ వేసుకోవడం జరిగింది. పైప్ లైన్ వేసుకున్న తర్వాత ఆ రోడ్డుపై మట్టిని వేసి,సీసీ వేయడం మర్చిపోయారు. దీంతో రోడ్డుపై గుంతలు పెద్దవిగా అయ్యి టూవీలర్ త్రీ వీలర్ మరియు భారీ వాహన దారులుకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అధికారులు తక్షణమే రోడ్డుని పరిశీలించి రోడ్డుపై ఏర్పడిన గోతులను పూడ్చి సమస్యను తీవ్రం కాకముందే తీర్చాలని వాహనదారులు మరియు పలు గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మత్తు వీడి రహదారిపై వారి దృష్టి సారించి గుంతలను పూడ్చి వాహనదారులకు మరియు ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నారు. ప్రతిరోజు పౌల్ట్రీ ఫార్మ్స్ వాహనాలు మరియు ఇసుక వాహనాలు మరియు ప్రైవేటు వాహనాల్లో రాకపోకల అధికంగా కొనసాగిస్తుండటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింటుందో అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**రామకృష్ణాపూర్ అక్టోబర్ 09 నవభూమి :** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అక్రమంగా 26 క్వింటాళ్ళ పిడీఎస్ బియ్యాన్ని మహారాష్ట్ర కు తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న,సిబ్బంది అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా మహారాష్ట్ర కు 26 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను తరలిస్తున్నారని టిఎస్ 19 టిఏ 1993 నంబర్ గల టాటా ట్రాలి ను స్వాధీన పరుచుకొని నిందితున్ని అదుపులోకి తీసుసున్నామని తెలిపారు. 26 క్వింటాళ్ళు బియ్యం సుమారు 1,01,480 రూ తెలిపారు. పట్టుబడిన వాహనాన్ని, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం పట్టణ పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగిందని తెలిపారు.



# డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులలుగా ఎంపికైన గుజ్జుల రాధ





**వీపనగండ్ల అక్టోబర్ 9 నవభూమి :** వనపర్తి జిల్లా. వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన గుజ్జుల రాధ (తండ్రి) నరసింహ స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్ట్ కు సెలెక్ట్ కావడం జరిగింది, గుజ్జుల రాధ 2010 సంవత్సరం నుండి వీపనగండ్ల కేజీబీవీలో హిందీ టీచర్ గా విధి నిర్వహిస్తూనే,2024 జూలైలో విడుదలైన గురుకుల ఫలితాల్లో టీజీటీ హిందీ పోస్ట్ సాధించి పుల్లూరు గురుకుల పాఠశాలలో విధి నిర్వహిస్తున్నారు. నిన్న విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్ట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు తోటి ఉపాధ్యాయులు స్థానికులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా నుండి ఎంపికైన నూతన ఉపాధ్యాయులుగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం ఎల్బీ స్టేడియంలో అందజేశారు.

# యువ నాయకుని పెద్ద మనసు

## నిరుపేద కుటుంబానికి నూతన వస్త్రాల అందజేత స్వచ్ఛమైన మనసు,సేవాగుణం, ప్రజల నుంచి మంచి స్పందన





**జన్నారం,నవభూమి :** ఆర్థికంగా లేకున్నా యువకునిగ ఎదుగుతున్న తరుణంలోనే పేదలకు కొంత సహాయం చేయాలన్న ఆశయంతో ఇప్పటికే ఎంతోమందికి సహాయ సహకారాలు అందించాడు మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం మండల అధ్యక్షుడు ములుగు ప్రవీణ్. బుధవారం దసరా పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబానికి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ వేల నిరుపేద కుటుంబానికి వస్త్రాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఇంతకు ముందు కూడా పలు పేద కుటుంబాలకు తోచిన ఆర్థిక సహాయ సహకారాలు నిత్యవసర సరుకులు అందజేసి మండలంలోని పలువురు ప్రశంసలు పొందాడు. నిరుపేద కుటుంబాలు ఎక్కడ ఉన్నా వెళ్లి తోచిన ఆర్థిక సాయంకారాలు నిత్యవసర సరుకులు బియ్యం కూరగాయలు అందజేసి వారి ఆకలి తీరుస్తు తోటి సహచారులు ప్రజల నుంచి విశేష ప్రశంసలు పొందుతున్నాడు. ఎంతోమంది నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ చిన్న వయసులోనే పెద్ద మనసు చాటుకోవడం అభినందనీయమని ప్రజలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతున్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 107 ఏ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల





**కాటారం,అక్టోబర్ 09 నవభూమి ప్రతినిధి :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి 107 ఏ పరిధిలోని ఐదు రెవిన్యూ జిల్లాలు కొమురబీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల,పెద్దపల్లి,కరీంనగర్,జయశంకర్ భూపాలపల్లి లో గల గుడ్ స్టాండింగ్ క్లబ్బులు నుండి 2025 సంవత్సరం జిల్లా గవర్నర్ కొరకు నామినేషన్ వేయుటకు ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపాడు. సోమవారం రోజున సాయంత్రం మంచిర్యాల లోని నార్త్ ఇన్ హొటల్ లో జిల్లా ఎన్నికల సర్వ సభ్య సమావేశం నిర్వహించి షెడ్యూల్డు విడుదల చేసారు. తేది: 17/10/2024 గురువారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల స్వీకరణ,మధ్యాహ్నం ఒంటి గంట నుండి 2 గంటల వరకు స్క్రూటినీ ఉంటుందని,తేది:18/10/2024 శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందని ఎలక్షన్ ఆఫీసర్ కలికోట శ్రీనివాస్ తెలియజేశాడు. జిల్లా లోని గుడ్ స్టాండింగ్ క్లబ్బులకు నామినేషన్ పత్రాలు పంపించినట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికల నామినేషన్ స్వీకరణ కార్యక్రమం కాళేశ్వరం లోని హరిత హొటల్ లో నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సర్వసభ్య సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి కలికోట శ్రీనివాస్ తో పాటుగా ఎలక్షన్ కమిటీ సభ్యులు కటుకం హరీష్,సిరిపురం రాజేష్,రేణికుంట్ల శ్రీనివాస్,ముక్త శ్రీనివాస్,పవిత్రం శ్రీనివాస్,అకిరాల శ్రీనివాస్,బాల సంతోష్,కొండ చంద్రశేఖర్,ప్రస్తుత జిల్లా గవర్నర్ జంధ్యం మాధవి పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం కైవసం చేసుకున్న గిరి పుత్రుడు జగన్ నాయక్

## అభినందనలు తెలిపిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** మహబూబ్నగర్ జిల్లా బాలనగర్ మండలం పలుగుమీది తాండ గ్రామపంచాయతీ తిరుమలేకుంట తండాకు చెందిన వి లక్ష్మణ్ నాయక్ కుమారుడు వి. జగన్ నాయక్ కష్టపడి చదివి 2024 డీఎస్సీలో మంచిర్యాంకు మార్కులు సాధించి సెకండ్ గ్రేడ్ టీచర్ (ఎస్ జి టి) జాబ్ కు సెలెక్ట్ కావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూలినాలి చేసుకుని జీవించే కుటుంబం నుంచి పట్టుదలగా చదివి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకెళ్లి నేడు ప్రభుత్వం చేత అపాయింట్మెంట్ లెటర్ తీసుకోవడం అభినందనీయమని బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు రమేష్ నాయక్ ప్రశంసించారు. ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైనటువంటి ర్యాంకులు సాధించి మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులైన జగన్ నాయక్ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని రమేష్ నాయక్ ఆకాంక్షించారు.

# ఘనంగా మాన్యవర్ కన్షీరాం వర్ధంతి: నివాళులు అర్పించిన బీఎస్పీ నాయకులు



**మోమిన్‌ పెట్–నవభూమి.ప్రతినిధి** వికారాబాద్ బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కాబోయే ప్రధానమంత్రి బెహన్ కుమారి మాయవతి ఆదేశానుసారం,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మంద ప్రభాకర్ సూచన మేరకు మాన్యవర్ శ్రీ కాన్షిరాం వర్ధంతి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ బహుజనలను (%దీజ/రాజ/రాు%/మైనార్టీ ) లను రాజ్యాధికారంకి తీసుకురావడం ఏకైక లక్యంగా కాన్షిరామ్ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితం చేశారని గుర్తుచేశారు. బహుజనులు ఐక్యంగా మనువాదులను ఓడించాలి అనీ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు,తాండూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ దోరశెట్టి సత్యమూర్తి మాజీ మైనార్టీ కన్వీనర్ అంజద్ అలీ వికారాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ సువర్ణ తాండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్ యాదవ్ కృష్ణయ్య గౌడ్, గట్టిపల్లి ప్రవీణ్, క్రాంతి కుమార్ ముదిరాజ్, జట్టుర్ వెంకట్ ముదిరాజ్,వికారాబాద్ అసెంబ్లీ నాయకులు గుజ్జరి మహేందర్, బస్వాపూర్ రమేష్,ఉదయ్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ రెగ్యులేషన్ సర్వేపై ప్రాక్టికల్‌గా శిక్షణ

**కాటారం,అక్టోబర్ 09 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని గ్రామ పంచాయతీల కార్యదర్శుల కు బుధవారం రోజున ల్యాండ్ రిగ్యులేషన్ సర్వే (ఎల్ ఆర్ ఎస్) పై ప్రాక్టికల్ గా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామాల్లో ఎల్ ఆర్ ఎస్ భూముల సర్వే పై అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు భూముల కొలతలు,సంబంధిత విషయాల పై పూర్తి స్థాయిలో ప్రాక్టికల్ గా శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ రాజేష్,కాటా రం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,మండలం లోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు,రెవిన్యూ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గుడుంబా స్థావరాలపై పోలీస్,ఎక్సైజ్

# అధికారుల సంయుక్త దాడులు







**కాటారం,అక్టోబర్ 09 నవభూమి ప్రతినిధి**:కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఐదు మండలాలలో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ఎక్సైజ్ సుపరెండెంట్ ఏం.లింగాచారి ఆద్వర్యంలో పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ వారు బుధవారం రోజున నాటుసారా స్థావరాల పై సంయుక్త దాడులు నిర్వహించారు.సంయుక్తంగానిర్వహించిన దాడుల్లో పలిమెల,సర్వాయిపేట, సూరారం, పంకెన,నిమ్మగూడెం,పెగడపెల్లి,గంగారం, గట్లకుంట,కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాలలోగుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించి 8 కేసులు నమోదు చేసి,ఏడుగురు నాటుసారా నిర్వాహకులను అరెస్టు చేశారు.ఈ దాడుల్లో 30 కిలోల శర్కర,850 లీటర్ల శర్కర పానకాన్ని ధ్వంసం చేశారు.అనంతరం గ్రామాల్లో గుడుంబా అనర్ధాల గురించి నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామాల్లో ఎవరైనా నాటుసారా అమ్మిన,తయారు చేసిన,రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ దాడులు డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలహాసన్ రెడ్డి,వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజనీరావు,భూపాలపల్లి జిల్లా ప్రోహిబ్యూషన్, ఎక్సైజ్ అధికారి వి.శ్రీనివాస్,కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి ల ఆదేశాల ప్రకారం ఈ ఐదు మండలాలలో గుడుంబా స్థావరాల పై సంయుక్త దాడులు నిర్వహించినట్టు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ కిష్టయ్య తెలిపారు.ఈ దాడుల్లో భూపాలపల్లి ప్రోహిబూషన్,ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ టి.రాజ సమ్మయ్య,కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య, పలిమెల ఎస్ఐ తమాషా రెడ్డి,కాళేశ్వరం ఎస్ఐ ఎస్.చక్రపాణి,మహాముత్తారం ఎస్ఐ పి.మహేందర్ యాదవ్, మహదేవపూరు ఎస్ఐ పవన్,హెడ్ కానిస్టేబుల్ లు రాంచందర్, కోటేశ్వర్,వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ మాతకు ప్రత్యేక పూజలు

■ **నిర్వహించిన స్థానిక ఎస్సై కే రాణి**







**వీపనగండ్ల అక్టోబర్ 10 నవభూమి** : వీపనగండ్ల మండల కేంద్రంలో కనకదుర్గ దేవి నవరాత్రుల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే దుర్గ మాత ఆలయ కమిటీ సభ్యులతో మహిళలతో కలిసి ఎస్సై కే రాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కే రాణి మాట్లాడుతూ,, దేవీ నవరాత్రుల బతుకమ్మ సంబరాలు దసరా పండుగ సందర్భంగా ప్రతి ఏటా శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రులు జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని ఆమె అన్నారు. ఈ నవరాత్రులు మహిళలకు ఆడపడుచులకు ఉత్సాహంగా కల్పించినటువంటి ఈ పండగ వాతావరణం లో ప్రతి మహిళ ప్రతి యువతి పాల్గొని అమ్మవారి మొక్కలు తీర్చుకుంటారు. ప్రత్యేక పూజలు అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ పాటలతో బొడ్డెమ్మలు కౌలాటాలు భాగస్వాములు అయిన స్థానిక ఎస్సై కే రాణి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు యువతీ, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి నవభూమి ప్రతినిధి:–** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం వెంకటాపూర్ తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ శ్రీను నాయక్,సోనీ దంపతుల 4,సంవత్సరాల కుమారుడు అనారోగ్యం గురి అవ్వగా,వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 27 వేల రూపాయల చెక్కుని ఇస్లావత్ శ్రీను నాయక్ దంపతులకు కు అందించడం జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని, ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం డిఏ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. తుల్జారాం గౌడ్



**మోమిన్‌పెట్ నవభూమి. ప్రతినిధి.** మోమిన్ పెట్ అక్టోబర్( నవ భూమి న్యూస్ )పెండింగ్ లో ఉన్న కరువు భత్యం డి ఏ లు పెండింగ్ లోని వివిధ శాఖల బిల్లులను వెంటనే విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. తుల్జారామ్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ టి ఎస్ జి ఎల్ సప్లమెంటరీ వేతనాలు సరెండర్ లీవ్ లు గత పిఆర్సి బకాయిలు మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ తదితర వేలాది బిల్లులు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ సంబంధితుల ఖాతాల జమ కావడం లేదని ఆయన వివరించారు వివిధ శాఖల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే జీతాలు మంజూరు చేయాలని ఆయనప్రభుత్వాన్ని కోరారు ఇటీవల ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు విజ్ఞప్తి చేశామని ఆయన తెలిపారు

# ఘనంగా కాన్సీరామ్ వర్ధంతి

**మోమిన్‌పేట్–నవభూమి :**ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాన్సిరామ్ 18 వ వర్ధంతిని పట్టణంలోని స్థానిక రామాలయం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నాయకులు నందిపాటి రాజు మాట్లాడుతూ బీసీ,ఎస్సీ, ఎస్టీ రాజ్యస్థాపనే ధ్యేయంగా అహర్నిశలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తపనపడి స్వరాజ్య కాంక్ష నెరవేరక ముందే మరణించడం బాధాకరమని అన్నారు. ఆయన ఆశయాలను దేశంలో,రాష్ట్రంలో కొనసాగించే ఏకైక పార్టీ ధర్మసమాజ్ పార్టీనే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరి క్రాంతి కుమార్, బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది మోతే రాజలింగు ,రమేష్,మైనార్టీ నాయకులు,ఎస్ కె ఆలీ,ఎండి జానీ,పాల్గొన్నారు.



## బహుజనులకు ఆత్మ గౌరవం

# నిలిపిన నాయకుడు

- మహనీయుల ఆశయ సాధనకు కృషి చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్
- గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సిఎల్ యాదగిరి



**కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 9:** సమసమాజ నిర్మాణంలో మహనీయుల ఆశయ సాధనకు కృషి చేసిన మహనీయుడు మాన్య శ్రీ కాన్షిరాం అని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సీఎం యాదగిరి చెప్పారు . అల్వాల్ మున్సిపల్ పరిధిలోని పాత ఆల్వాల్,అంబేద్కర్ నగర్ కాలానిలో మాన్యశ్రీ కాన్షిరాం 18 వ వర్ధంతి ఘనంగా 5 సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించడ మైనది. ఈ సందర్భంగా సి.యల్.యాదగిరి గారు మాట్లాడుతు బహుజన సమాజ్ పార్టీ నిర్మాత రామాదాసియా శిక్కు, చ మార్ కులస్తులైన తేల్ సింగ్, బిష న్ సింగ్ కౌర్ లకు మార్చి 15 1934 న పంజా బ్ రాష్ట్రంలో, రోపార్ జిల్లా, కావాస్ పూర్ లో కాన్షిరాం జన్మించాలని చెప్పారు .మహాత్మ జ్యోతిబా పూలే, ఛత్రపతి సాహు మహా రాజ్, పెరియార్ ఇ.వి.రామస్వామి నా యకర్, నారాయణగురు,అంబేద్కర్ ల ప్రభోధాలను రాజ్యాధికారం వైపు నడిపి అనేక విజయాలు సాధించాడని వివరించారు.కాన్షిరాం 31 వ ఎటనే అంబేద్కర్ రచించిన కులనిర్మూ లన గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పై పేజీల ఉత్తరం రాస్తు ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాల ను తెంచుకు%శీ%టున్నాను.నా కోసంమీరు వెతకవద్దు అంటు,బయటకు వెళ్లి, చని పోయే వరకు తిరిగి ఇంటికి వెళ్ళలేదు. కాన్షిరాం భారతదేశం వ్యాప్తంగా పర్యటించి "ఓట్లు మావి,! సీట్లు మీవా,!! ఇంకాపై చెల్లదు, చెల్లదు". "ఒక నోటు ఇవ్వండి,! ఒక ఓటు ఇవ్వండి",!! అంటూ ఉత్తర్ ప్రదేశ్ లో 4 సార్లు బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా కుమారి మాయావతిని ముఖ్య మంత్రిని చేసాడు. అంబేద్కర్ ఆలోచన విధానం రాజ్యాంగంలోని హక్కులను ప్రజలకు తెలియజేస్తూ భారతదేశం మొత్తం సైకిల్ పైన పర్యటించారు . ముందుగా ఉద్యోగులందరినీ బామ్ సేఫ్ అనే సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా రాజకీయ అధికారం చేజెప్పించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేసి . భారతదేశం రాజకీయ ముఖచిత్రంలో బహుజనులకు ఆత్మగౌరవం కల్పించిన మహానుభావుడు మాన్య శ్రీ కాన్షిరామని సీఎల్ యాదగిరి కొనియాడారు . అనారోగ్యం కారణంతో 9 సెప్టెంబర్ 2006 న ఆయన తుది శ్వాస వదిలారని చెప్పారు .నేటి కూడా బహుజనులందరికీ రాజకీయ అధికారం కోసం బాటలు వేసిన మహానుభావుడు మాన్యశ్రీ కాన్షీరామని కొనియాడు . ఈ కార్యక్రమం లో గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సిఎల్ యాదగిరి అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు జి రాజయ్య , టీ .యాదలయ్య సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీ రాములు శివ శంకర్ .బాలరాజ్ కె .రాంచందర్ ఎం .సురేష్ ఎల్లమ్మయ్య జంగం రాజు శ్రీను లు పాల్గొన్నారు

# ఏడుపాయల్లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- సరస్వతీదేవిగా వన దుర్గామాత దర్శనం
- దర్శించుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దంపతులు





**పాపన్నపేట అక్టోబర్09:నవభూమి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు వన దుర్గామాత శ్రీ సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దుర్గామాతను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ వారికి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ అప్ప, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, గౌస్ పాషా, బొజ్జ పవన్, రాగి అశోక్, గంగాధర్, భరత్ గౌడ్, సిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి మాతగా దుర్గాదేవి

## మార్కండేయ స్వామి దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాసం :మధ్యలమదేవి ఆలయంలో మహా చండీయాగం







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 09**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారం దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సరస్వతి మాతగా భక్తులకు దర్శనం ఇవ్వగా ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని సరస్వతి మాతగా సుందరంగా అలంకరించి కుంకుమార్చన కార్యక్రమాన్ని మహిళలతో నిర్వహించి అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దాతలు మాజీ ఆలయ చైర్మన్ భారత పురుషోత్తం, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ సహకారంతో పిల్లలకు పలకలు, పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యలమదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా చండీయాగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రుద్ర పాండురంగ శాస్త్రి ఆధ్వర్యంలో చండీయాగ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించగా అనంతరం విద్యార్థులకు పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని దాత రచ్చ రమేష్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్లు సీత సత్యనారాయణ, సూరపల్లి రాము, కడవేరు వెంకటేశం, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి లు అంకం యాదగిరి, కడవేరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతితో మనలోని అజ్ఞానాన్ని తొలగించే దైవం సరస్వతి అమ్మవారు

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోని భాగ్య నగర్ కాలనీలో మిత్ర మేళా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని అమ్మవారికి మహా హారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్ఞానం ద్వారా మనలోని అజ్ఞానాన్ని పోగొట్టి సరైన మార్గాన్ని చూపే దైవం సరస్వతి అమ్మవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కౌన్సిలర్ బచ్చలి నరసింహా, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పేదప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు దక్కే గౌరవం త్యాగాలను

# భవిష్యత్తురాలకు అందించాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** సమాజంలో పేద ప్రజానీకం కోసం పనిచేసి పేద ప్రజల హక్కుల కోసం పోరాడి కడవరకు ఎర్రజెండా బిడ్డగా బతికినటువంటి కమ్యూనిస్టు బిడ్డలకు దక్కే గొప్ప గౌరవము వారిని స్మరించుకోవాలని అది ఒక కమ్యూనిస్టు బిడ్డలకే దక్కే గొప్ప గౌరవమని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు బనావత్ దీప్లా నాయక్ సంతాప సభలో రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ దీప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల కోసం పోరాడారని ఐలాపురం గ్రామంలో భూమి పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. గత పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులందరి సమీకరించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి వారు కొనియాడారు. అటువంటి అమరవీరుల ఆశయ సాధన కోసం నేటితరం ఈ ప్రాంతంలో ఉన్న ప్రజానీకం మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ నీడలో కార్మికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల వారి కోసం పని చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశ రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీలో నిలబడి కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజలకు కోసం పనిచేసే వారికి ప్రతి సంవత్సరం వాళ్ళు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకొని భవిష్యత్ తరాలకు తెలిపెందుకు సంతాప, వర్ధంతి సభలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి. సీనియర్ నాయకులు పి.రామ్మూర్తి, బధ్యానాయక్,





హనుమానాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్, మాజి ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వేణుధర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శి శ్రీను, రఘు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యం..

# అందుకే ఉపాధ్యాయుల నియామకం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 9:-** మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డిఎస్సి -2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిచే నియామకపత్రాల ప్రధాన కార్యక్రమానికి వెళుతున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుండి బయలుదేరిన బస్సులకు జెండా ఊపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మిర్యాలగూడ, దామరచర్ల, మండల విద్యాధికారులు బాలు, బాలాజీ నాయక్, వెంకన్న, ఆర్ రవి , కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# సాంకేతికత సద్వినియోగంతో ఉజ్వల భవిష్యత్

- షాద్‌గర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్
- షాద్‌నగర్‌లో జింగిఫుడ్ డెలివరీ ఆప్ సర్వీసులు ప్రారంభం

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే ఎంచుకున్న రంగంలో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, యువత తమ స్వశక్తితో ముందుకు సాగి కొత్త ఆలోచనలతో నిలవాలని షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. ఆన్లైన్లో ఫుడ్ డెలివరీ సర్వీసులు అందజేస్తున్న జింగీ ఫుడ్ డెలివరీ యాప్ ను షాద్ నగర్ లో బుధవారం యాప్ నిర్వాహకులు సురేష్ సీఈఓ మురళీకృష్ణ తో కలిసి ప్రారంభ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు సుధీర్ లతో కలిసి హాజరై యాప్ ను ల్యాప్టాప్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ... వ్యాపార రంగంలో రాణించాలంటే సమయపాలన, నాణ్యత సత్ఫలితాలను ఇస్తాయని, వాటికి అనుగుణంగా సాంకేతికత ను ఉపయోగించుకుంటే మరింతగా రాణిస్తారని ఆయన అన్నారు. నిర్వాహకులు ప్రారంభించిన జింగి ఫుడ్ ఆన్లైన్ డెలివరీ బిసినెస్ బాగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం యాప్ నిర్వాహకులు సురేష్, సీఈఓ మురళి కృష్ణ లు మున్సిపల్ చైర్మన్ నరేందర్ ను, కౌన్సిలర్లు సుదీర్, ఈశ్వర్ రాజులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్, ఖాజా సొహెల్, బైరమోని మహేష్, దీన్నరం శంకర్, ఎస్. బీ.బాలు, మల్లేష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### కొందుర్గ్ మండలకేంద్రంలో దుర్గా మాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత మురళీకృష్ణ యాదవ్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** కొందుర్గ్ మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహా దేవాలయం ఆవరణలో నెలకొల్పిన దుర్గా మాత మండపంలో అమ్మవారి పూజ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ యువనేత వై. మురళీకృష్ణ యాదవ్. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతా శుభమే కలుగుతుందన్నారు అమ్మవారి కరుణ కటాక్షం షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండి వారంతా సుఖసంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, నాయకులు రామకృష్ణ, ప్రేమ్, చందు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జేబీఎల్ స్టోర్ అండ్ హోమ్ థియేటర్, ఆటోమేషన్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవం

### హాజరైన పలువురు షాద్ నగర్ పట్టణ ప్రముఖులు

### షాద్ నగర్ మొబైల్ అడ్డాలో "జేబీఎల్ స్టోర్"

### ఆరంభించిన ఆలోవర్ ఇండియా హెడ్ పునీత్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి** :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మొబైల్ అడ్డాలో జేబీఎల్ స్టోర్ అండ్ హోమ్ థియేటర్, ఆటోమేషన్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ను జేబీఎల్ సంస్థ చీఫ్ పునీత్ బుధవారం ప్రారంభించారు. ఆయనతో పాటు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బండారు రమేష్, మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, జేబీఎల్ సంస్థ సిబ్బంది ప్రహ్లాద అక్షయ్ మొబైల్ అడ్డా యజమానులు నవీన్ కుమార్ మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఒరవడితో జేబీఎల్ సౌండ్ సిస్టం ఇంత ప్రాచుర్యం పొందిందని, ఇప్పుడు గృహోపకరణాలలో భాగంగా సౌండ్ సిస్టమ్స్ అత్యాధునిక పద్ధతులు వినడానికి కంటికి చెవికి వినసొంపుగా ఉండే విధంగా జేబీఎల్ సౌండ్ సిస్టం ఉంటుందని తెలిపారు. హోమ్ థియేటర్స్ అండ్ టీవీ తదితర వాటికి అద్భుతంగా వాడుకుని జేబీఎల్ సౌండ్ సిస్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు బండారు రమేష్ మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి బాలరాజు గౌడ్ రవీందర్ రెడ్డి, పుల్లారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యువనేత మధు తదితరులు సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రారంభోత్సవానికి పలువురు జర్నలిస్టులు కూడా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక జర్నలిస్టులు కేపి, లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, అరుణ్ కుమార్, సరాపు రమేష్ కుమార్, మశ్చేందర్ గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.




# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవభూమి ప్రతినిధి:**-కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు వరం లాంటిది అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 300 చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,కళ్యాణ లక్ష్మి చెక్కులు మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేసిందని ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ప్రక్రియ పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైందని, పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకు దోహదం చేస్తుందని అన్నారు.?నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.టిఆర్ఎస్ బిజెపి పార్టీలో అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక మాట్లాడు తున్నారని, గతంలో మేము కూడా టిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎన్నిసార్లు చెప్పినా కూడా వారు అభివృద్ధి పనులు చేయలేకపోయారు.కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా బాగు చేస్తామని రేవంత్ రెడ్డి మన ప్రాంతా వాసి కాబట్టి మన ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గానికి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.కల్వకుర్తి పట్టణంలో 10 కోట్ల 7 లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లేనిపోని వి అన్ని ఊహించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇతర పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారికి ప్రజా పాలనతో, ప్రజాభివృద్ధితో తోనే సమాధానం చెప్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా మరో వెయ్యి ఇల్లు మంజూరు చేస్తానని రెవెన్యూ పౌరసరఫరాల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,మాజీ జెడ్పీటీసీ సభ్యులు అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,భూపతిరెడ్డి, డోకూరు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు కాయతీ విజయ్ కుమార్ రెడ్డి,కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,ఆమనగల్, వెల్దండ, మాడుగులమండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అలీ, సంబంధిత సిబ్బంది,వెల్దండ, ఆమనగల్ ఎమ్మార్వోలు,కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కల్యాణ,లక్ష్మి షాదీ,ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.







# గౌరీమాతకు పూజలు నిర్వహించిన మంత్రి

### జిల్లా ప్రజలకు,సిబ్బందికి ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

**సంగారెడ్డి బ్యూరో నవ భూమి:**బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణ లో బతుకమ్మ పండుగ నిలుస్తుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిధిగా, జిల్లా కలెక్టర్, నారాయఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి , లతో కలిసి గౌరీమాతకు పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బతుకమ్మ చరిత్ర గురించి ఇప్పటి తరం తోపాటు భవిషత్ తరానికి తెలియజేయవలసిన అవసరముందని అన్నారు.

ప్రభుత్వం తరుపున బతుకమ్మ చరిత్ర ను కరపత్రాల రూపంలో ప్రచురించాలని అధికారులను ఆదేశించారు . కీడు మీద విజయం సాదించిన్నపుడే దసరా పండుగా చేసుకుంటాం మని అన్నారు . బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతి లో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారన్నారు. జిల్లా ప్రజలకు,సిబ్బందికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు .

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ప్రేమను, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలను నిర్మించి, సామూహికంగా పాటలు పాడుతూ పూజలు చేస్తారని అన్నారు . బతుకమ్మ పండుగ ప్రజల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తుందని పేర్కొన్నారు.

అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.







ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , పిడి డి ఆర్ డి ఏ , జ్యోతి , కలెక్టరేట్ మహిళా అధికారులు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# అమ్మను దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని

**నర్సాపూర్ నవభూమి:** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్, రంగంపేట, రాంపూర్ కిష్టాపూర్ పోతంశెట్టిపల్లి వెంకటాపూర్ అప్పాజీపల్లి వరిగుంతం, కొల్చారం గ్రామాలలో మండపాలలో కొలువైన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మాసాయి పేట లక్ష్మణ్,,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మోహినొద్దీన్, సామాజిక సేవ నేత సాయి చరణ్ మధుసూదన్ రెడ్డి, పంతులు సంఘామేశ్వర్,మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్, రమేష్, గడ్డమీది నాగరాణి నర్సింలు, బండి సుజాత రమేష్, నర్సిములు,పాండు, సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, నాయిని వెంకట్ రెడ్డి, లక్ష్మిపతి, కుమార్ గౌడ్ ,మల్లేష్,దుర్గేష్ గౌడ్,గొండ కృష్ణ, అక్రమ్, యేసు ,సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



